పునరావాస లబ్ధిదారుల జాబితా విడుదల
» అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చు : ఎఫ్ఆర్వో 7

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి 6

టీజీపీఈసెట్ నిర్వహణతో

పీయూ ప్రతిష్ఠ పెరుగుతుంది

● వర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): టీజీపీఈసెట్ నిర్వహణ ద్వారా పాలమూరు వర్సిటీ ప్రతిష్ఠ పెరుగుతుందని ఉప కులపతి ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్ అన్నారు. పీయూ పరిపాలన భవనంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సెట్ నిర్వహణ వల్ల తెలంగాణ వ్యాప్తంగా యూనివర్సిటీకి మంచి పేరు వస్తుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం 2025-26 బీపెడ్ కోర్సులలో అడ్మిషన్ పొందడానికి అర్హత పరీక్షను పీయూ నిర్వహిస్తుందన్నారు. న్యాక్ బృందం సందర్శన ఉందని, వర్సిటీకి మంచి గ్రేడ్ వస్తుందని అన్నారు. ఉదయం హైదరాబాద్‌లోని తెలంగాణ విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డిని శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీయూ సెట్ బాధ్యతగా, పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. టీజీపీఈ సెట్ నిర్వహణ బాధ్యతలు పీయూకు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. టీజీపీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్‌ను నియమించారు.


సమావేశంలో మాట్లాడుతున్న పీయూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ జీఎన్ శ్రీనివాస్

నిందితులను గుర్తించడంలో

సీసీ కెమెరాల పాత్ర కీలకం

- ఎస్పీ యోగేష్‌గౌతమ్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 51 సీసీ కెమెరాలు ప్రారంభం


నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

6

గొలుసుకట్టు..

ప్రాజెక్టులు - పరిహాసం 6

చెరువులే ఆధారం

- ఎత్తిపోతల పథకాల్లో డిస్ట్రిబ్యూటరీలు, ఫీడర్ ఛానళ్ల నిర్మాణంపై పట్టింపు కరువు
- రైతులు కాలువల వెంట మోటార్లు ఏర్పాటు చేసుకుని నీటి వినియోగం
- కొన్నిచోట్ల వాగుల్లోని నీరు వృథా.. ప్రశ్నార్థకంగా చివరి ఆయకట్టు సాగు
- డిస్ట్రిబ్యూటరీలకు లైనింగ్, చెరువులకు మరమ్మతులు అవసరం
- గతంలో నిర్మించిన ఏ ప్రాజెక్టుకైనా పంట కాలువల నిర్మాణం


కోయిల్‌సాగర్ కాల్వలో గోటూరు వద్ద రైతులు ఏర్పాటు చేసిన బోరు మోటారు

మహబూబ్‌నగర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ఎప్పుడో కాకతీయ రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన చెరువులు నేడు ఎత్తిపోతల పథకాలకు అదెరువుగా నిలుస్తున్నాయి. గతంలో ఏ ప్రాజెక్టు కట్టినా.. దానికి అనుగుణంగా ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీలు, ఫీడర్ ఛానళ్లు నిర్మించేవారు. ఆ తర్వాతనే ఆయకట్టు స్థిరీకరణ జరిగేది. అయితే ఏళ్లుగా కరువు పరిస్థితులను అనుభవించిన పాలమూరు రైతులకు త్వరితగతిన సాగునీరు అందించేందుకు శాశ్వతమైన మార్గాన్ని కాకుండా తాత్కాలిక పద్ధతిని అవలంబించారు. అవే గొలుసుకట్టు చెరువులు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్మించిన ఏ ఎత్తిపోతల పథకానికి కూడా ఇప్పటివరకు ఫీడర్ ఛానళ్లు నిర్మించలేదు. దీనివల్ల చాలావరకు నీరు వృథాగా పోతోంది. సాధారణంగా ఒక టీఎంసీ నీటితో సుమారు 10 వేల ఎకరాల వరకు సాగు అవుతుందని ఇరిగేషన్ నిపుణుల అంచనా. కానీ ఏటా కేటాయింపుల మేర నీటిని ఎత్తిపోస్తున్నామని అధికారులు చెబుతున్నా.. ఆ నీటితో ఎన్ని లక్షల ఎకరాలు పండిస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఉదాహరణకు కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద 40 టీఎంసీల వరద జలాలు కేటాయింపులు ఉన్నాయి. గత సంవత్సరం మినహాయిస్తే ఏటా దాదాపుగా కేటాయింపుల మేర నీటిని ఎత్తిపోస్తున్నామని అధికారులు చెబుతున్నారు. లెక్క ప్రకారం నాలుగు లక్షల ఎకరాలకు నీరందించాలి. కానీ అంతమేర నీరందడం లేదు. డిస్ట్రిబ్యూటరీల నుంచి పంట కాలువలు లేకపోవడంతో.. రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన గొలుసుకట్టు చెరువుల్లోకి నీటిని వదులుతున్నారు. ఆ చెరువుల ద్వారా వాటి కింద ఉన్న ఆయకట్టుకు నీరందుతోంది.

వర్షాలతో చెరువు నిండితే వృథానే..

గత సంవత్సరం మినహాయించి

(మిగతా 6లో..)

నిబంధనల ప్రకారం సౌకర్యాలు

- పునరావాస గ్రామాల ప్రజలకు పరిహారం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి
- సోమశిల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- అటవీశాఖ దృష్టికి కేబుల్ బ్రిడ్జి ప్రతిపాదనలు
- పునరావాసానికి ప్రజలు సుముఖత
- అటవీ శాఖ పీసీసీఎఫ్ సువర్ణ వెల్లడి


విలేకరులతో మాట్లాడుతున్న అటవీ శాఖ పీసీసీఎఫ్ సువర్ణ

లే అవుట్‌లకు అనుమతులు తప్పనిసరి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఆత్మకూరు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో లే అవుట్లు చేసేవారు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరిగా పొందాలని వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. ఆత్మకూరు పట్టణంలోని ఓ యజమాని లే అవుట్ అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవడంతో బుధవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దరఖాస్తు చేసుకున్న లే అవుట్ పరిధిలోని, విద్యుత్, ఆర్‌అండ్‌బీ, నాలా కన్వర్షన్, తాగునీటి సౌకర్యం, వంటి శాఖల అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు. అనుమతులు లేని లే అవుట్లను రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం మూలమల్లలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించారు. అనంతరం బాలకృష్ణాపూర్ కేజీబీవీని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ అధికారి సీతారామస్వామి, విద్యుత్ ఏఈ నరసింహులు, తహసీల్దార్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.


లే అవుట్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యాయుడికి

జాతీయ పురస్కారం

తెలకపల్లి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలోని చిన్నముద్దునూర్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రావుకు జాతీయ ఉత్తమ సైన్స్ పురస్కారం లభించింది. మధ్యప్రదేశ్ రాష్ట్ర రాజధాని భోపాల్‌కు దగ్గరలో ఉన్న బుర్హాన్‌పూర్‌లో జనవరి తొమ్మిది నుంచి 11వ తేదీ వరకు ఐదవ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ (బీఎస్‌టీఎఫ్)-2025 ఈవెంట్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ పురస్కారానికి తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాగర్‌కర్నూల్ జిల్లా వాసి, చిన్నముద్దునూర్ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు టి.రాజశేఖర్‌రావు ఎంపికయ్యారు. నేషనల్ టీచర్ సైంటిస్టు కౌన్సిల్, రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్, శ్రీ సర్దార్ పటేల్ ఎడ్యుకేషన్ ట్రస్టు, ఇండియన్ ప్లానెటరీ సొసైటీ, బాబా నేషనల్ రీసెర్చ్ అకాడమీ నేషనల్ చిల్డ్రన్ మ్యాథ్స్ అకాడమీ, డాక్టర్ అబ్దుల్‌కలాం నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ సైంటిస్ట్ ఇండియా తదితర సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రామన్‌సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీవీ.జోషి, ఇస్రో శాస్త్రవేత్త దిలీప్ భట్, ఆలిండియా మ్యాథ్స్ గురువుగా పిలువబడే బీఎస్‌రావు చేతుల మీదుగా ఉపాధ్యాయుడు రాజశేఖర్‌రావు పురస్కారాన్ని అందుకోనున్నారు. ఈ సందర్భంగా డీఈవో రమేష్‌కుమార్ ఆయనను అభినందించారు.


రాజశేఖర్‌రావు

బీడీ కార్మికుల స్థితిగతులపై డీఆర్‌డీవో పీడీ ఆరా


అమరచింతలో బీడీ కార్మికులతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ ఉమాదేవి

7

క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి

● కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి అర్బన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో క్యాన్సర్ అనుమానిత మహిళలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం వనపర్తి మునిసిపల్ కార్యాలయంలో హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రధానంగా పారిశుధ్య మహిళా సిబ్బంది, జిల్లాలోని ఇతర గ్రామాల్లో క్యాన్సర్ అనుమానిత మహిళలు వైద్య పరీక్షలు చేయించాలని సూచించారు. మహిళలు కుటుంబంపై పెట్టే దృష్టి తన ఆరోగ్యంపై కూడా పెట్టాలని సూచించారు. ఈ కేంద్రాన్ని సన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు సురభి సత్తయ్య, సురభి నరసయ్య సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, మునిసిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, ఎంఎన్‌జే ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రసాద్ తదితరులు ఉన్నారు.


క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ట్రస్టు సభ్యులు, కలెక్టర్

బోధనకు ఇబ్బందులు రావొద్దు

- కేజీబీవీని తనిఖీ చేసిన డీఈవో అబ్దుల్ ఘని


వడ్డేపల్లి కేజీబీవీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో

వడ్డేపల్లి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా బోధన కొనసాగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని సిబ్బందికి సూచించారు. బుధవారం వడ్డేపల్లి మండల కేంద్రంలోని కేజీబీవీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కేజీబీవీలోని రికార్డులు, సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు. బోధన పరంగా ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అని ఎంఈవో నర్సింహాను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పాఠశాలకు ఉపాధ్యాయులు వస్తారని విద్యార్థినులకు, సిబ్బందికి డీఈవో తెలిపారు. కార్యక్రమంలో వడ్డేపల్లి, ఉండవల్లి ఎంఈవోలు నర్సింహా, శివప్రసాద్ ఉన్నారు.

కొంగల దండు



కొంగలు దండు కట్టాయి. ఓ రైతు ట్రాక్టర్‌తో పొలం దున్నుతుండగా గుంపులు గుంపులుగా తరలొచ్చాయి. ట్రాక్టర్ పొలం దున్నతుంటే వచ్చే వానపాములు, పురుగులను తినడానికి పోటీ పడ్డాయి. పొలం దున్నడం పూర్తయ్యాక రెక్కలు కట్టుకొని ఎగిరిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లా మరికల్‌లో కనిపించిన ఈ దృశ్యాలను 'ఆంధ్రజ్యోతి' బుధవారం క్లిక్ మనిపించింది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్







అయిజలో సినీ నటి సందడి

అయిజ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అయిజలో సినీనటి డింపుల్ హయాతీ సందడి చేసింది. ఖిలాడి సినిమాలో రవితేజతో కలిసి నటించిన ఆమె బుధవారం గద్వాల జిల్లా అయిజ పట్టణంలో ఓ షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు. అనంతరం డాన్స్ చేసి ప్రేక్షకుల ను అలరింపజేశారు.

రేపటి నుంచి పత్తి కొనుగోళ్లు బంద్

అలంపూరు చౌరస్తా, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని వరసిద్ధి వినాయక కాటన్ మిల్లులో రేపటి నుంచి పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు అలంపూరు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎల్లస్వామి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి నిల్వలు పేరుకుపోవడం వల్ల శుక్రవారం నుంచి కొనుగోళ్లు నిలిపివేస్తున్నామని, తిరిగి సోమవారం నుంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.

చేనేతకు కరువైన

చేయూత

ఆర్థిక భారంతో నేత కార్మికుల అవస్థలు



7

నైపుణ్యాన్ని వెలికితీసేందుకే

సీఎం కప్ పోటీలు

● డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్

గద్వాల అర్బన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామీణస్థాయి క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో డాక్టర్ బీఎస్ ఆనంద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం, సోమనాద్రి స్టేడియంలో 2024 సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా జిల్లా స్థాయి టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌కు డీవైఎస్‌వో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు గ్రామీణస్థాయి నుంచి క్రీడల్లో రాణిస్తే ఉత్తమ క్రీడాకారులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఏదైనా ఒక క్రీడను ఎంచుకుని రాణించాలన్నారు. జిల్లాలోని ఆయా మండలాల నుంచి చెస్ పోటీలకు 54 మంది, షటిల్‌కు 62 మంది, హాకీ క్రీడకు మూడు టీంలు, ఫుట్‌బాల్‌కు 170 మంది బాలబాలికలు హాజరయ్యారని తెలిపారు. సబ్ జూనియర్స్ చెస్ పోటీల్లో ప్రథమ స్థానంలో ప్రహ్లాద్, ద్వితీయ స్థానంలో అజయ్, తృతీయస్థానంలో నానీ నిలిచారు. బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో నిఖిత, ద్వితీయస్థానంలో విజయ నిలిచారు. ఫుట్‌బాల్ బాలుర విభాగంలో ఆరు జట్లు, బాలికల విభాగంలో నాలుగు జట్లు పోటీపడగా, బాలుర విభాగం నుంచి గద్వాల జట్టు విన్నర్‌గా, రన్నర్స్‌గా మల్దకల్ జట్టు నిలిచింది. ఫుట్‌బాల్ బాలికల విభాగంలో విన్నర్‌గా గద్వాల, రన్నర్‌గా ఉండవల్లి జట్లు నిలిచాయని ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్ తెలిపారు. అనంతరం విజేతలకు మెమోంటోలు, సర్టిఫికెట్లను డీవైఎస్‌వో అందజేశారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణయ్య, శ్రీనివాసులు, రత్నమాల, నిర్మల, నరసింహరాజు, వెంకట్రాములు తదితరులు ఉన్నారు.


విజేత జట్టు క్రీడాకారుడికి కప్ అందిస్తున్న డీవైఎస్‌వో బీఎస్ ఆనంద్

ప్రాజెక్టులు - పరిహాసం 6



మరికల్ మండలం తీలేరు దగ్గర జూరాల నుంచి కోయిల్‌సాగర్‌కు వచ్చే కాల్వ



గుంటుపల్లి దగ్గర కాలువకు పడిన గండి

గొలుసుకట్టు చెరువులే ఆధారం

(మొదటి పేజీ తరువాయి)

2018 నుంచి 2024 వరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సమృద్ధిగానే వర్షాలు కురిశాయని చెప్పొచ్చు. స్థానికంగా కురిసిన వర్షాలతోనే ఈ గొలుసుకట్టు చెరువులు నిండుతున్నాయి. అలాంటప్పుడు ఎత్తిపోతల పథకాల లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. ఇప్పటికే ఆయా లిఫ్టుల కింద తక్కువ నీటి నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించారు. వర్షాకాలంలో చెరువుల్లోని నీటిని వాడుకుని.. యాసంగిలో రిజర్వాయర్లలోని నీటిని ఉపయోగించుకోవాలంటే అంత మొత్తం స్టోరేజీ లేకుండా పోయింది. దీంతో అవసరం.. కేటాయింపులు ఉన్నా నీటిని వాడుకోలేని పరిస్థితి ఉంది. ఉదాహరణకు 2021-22 సంవత్సరంలో నెట్టెంపాడుకు 8.858 టీఎంసీలు, భీమా లిఫ్ట్ -1కు 3.238 టీఎంసీలు, భీమా లిఫ్ట్-2 కు 7.445 టీఎంసీలు, కోయిల్‌సాగర్‌కు 2.045 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేశారు. ఆ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడంతో ఆ వరదలతోనే చెరువులు నిండాయి. ఈ నేపథ్యంలో నెట్టెంపాడు కేటాయింపుల్లో సగం కూడా ఎత్తిపోయలేకపోయాం. భీమా రెండు దశల్లో కూడా అదే పరిస్థితి నెలకొంది. దీనివల్ల ఒకవేళ పంపులు నడిపినా.. నీరు వాగులు, వంకల్లో వృథాగా పోతున్న పరిస్థితి ఉంది. అందుకే ఫీడర్ ఛానల్ వ్యవస్థ అనేది రానున్న రోజుల్లో కీలకం కానుంది.

లైనింగులు లేవు.. మోటార్లతో సాగు..

ప్రధాన కాలువల వెంట డిస్ట్రిబ్యూటరీలను నిర్మించాల్సి ఉంటుంది. డిస్ట్రిబ్యూటరీలకు అనుసంధానంగా ఫీడర్ ఛానళ్లు నిర్మించాలి. అప్పుడే పంటలకు నీరందుతుంది. అయితే అనేక ఎత్తిపోతల పథకాల్లో డిస్ట్రిబ్యూటరీల వ్యవస్థ సరిగా లేదు. కొన్ని ఇంకా అసంపూర్తిగా ఉండగా.. చాలా డిస్ట్రిబ్యూటరీలకు కిలోమీటర్ల మేర సీసీ లైనింగులు లేవు. దీంతో వరదలు వచ్చినప్పుడు కాలువల కట్టలపై ఒత్తిడి ఎక్కువై కోతకు గురవుతున్నాయి. దీంతో వేలాది ఎకరాల పంటలు నీట మునకకు గురువుతున్నాయి. ఆ గండ్లు పూడ్చడం తలకు మించిన భారం అవుతోంది. ఈ వర్షాకాలంలోనే దాదాపు పది కంటే ఎక్కువ చోట్ల డిస్ట్రిబ్యూటరీలకు గండ్లు పడ్డాయి. ఇక ఫీడర్ ఛానళ్లు లేకపోవడంతో రైతులు పంటల సాగు కోసం మోటార్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. చెరువులు, వాటి కాలువలు కూడా లేనిచోట్ల కూడా మోటార్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి. అందుకే సాగునీటి వనరుల ద్వారా నీరందుతున్నా.. విద్యుత్ వినియోగం ఎక్కువగా జరుగుతోంది.

నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం



నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో మొక్కను నాటుతున్న ఎస్పీ యోగేష్‌గౌతమ్

ఎస్పీ యోగేష్‌గౌతమ్
రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో
51 సీసీ కెమెరాలు ప్రారంభం

నారాయణపేట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఎస్పీ యోగేష్‌గౌతమ్ అన్నారు. నారాయణపేట జిల్లా రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో రూ.ఎనిమిది లక్షలతో ఏర్పాటుచేసిన 51 సీసీ కెమెరాలను బుధవారం సాయంత్రం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్పీతో పాటు, డీసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం శివకుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డిలు ప్రారంభించారు. అనంతరం ఎస్పీ యోగేష్‌గౌతమ్ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతీ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసుకోవాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కుంభం శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ నేరాలను అదుపు చేయడానికి పోలీసులు ప్రజలను భాగస్వాములను చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ప్రజలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఐ శివశంకర్, ఎస్ఐలు రాముడు, వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చట్టాలపై అవగాహన అవసరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం) డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో మహిళలకు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి. ఇందిర అన్నారు. బుధవారం పట్టణంలోని ఏనుగొండ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా నేటి సమాజంలో మహిళలపై వేధింపులు, అఘాయిత్యాలు ఎక్కువగా అవుతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. మహిళలు పనిచేసే చోట, ఇళ్లలో అనేక రకాలుగా వేధింపులకు గురవుతున్నారని, అయితే చట్టాలపై అవగాహన లేకపోవడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఆయా చట్టాలను తెలుసుకొని, వాటి ద్వారా న్యాయం పొందవచ్చని సూచించారు. అదే విధంగా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ సలహాలు తీసుకోవచ్చని సూచించారు. ఇందులో మధ్యవర్తిత్వం, రాజీ పథకం అందుబాటులో ఉందని, దీని ద్వారా తగాదాలు, సమస్యలు పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. అనంతరం పలు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా కొత్తగా వచ్చిన మధ్యవర్తిత్వం, రాజీ పథకంపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జరినాబేగం, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డ్రమ్ సీడర్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో అనిల్‌కుమార్

వరిని వెదజల్లే పద్ధతిలో సాగు చేయాలి

మూసాపేట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైతులు వరిని నేరుగా డ్రమ్ సీడర్ వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తే ఖర్చులు ఆదా అవుతాయని ఏవో అనిల్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చక్రాపూర్‌లో రైతు కొండంపల్లి ప్రకాశ్‌రెడ్డితో పాటు మరికొందరు రైతులకు అవగాహన కల్పించారు. నేరుగా విత్తుకునే పద్ధతిలో కేవలం ఎకరానికి 10 నుంచి 12 కేజీల విత్తనం మాత్రమే సరిపోతుందని, తద్వారా రైతులకి విత్తన మోతాదు, విత్తన ఖర్చు ఆదా అవుతుందన్నారు. నారుమడిని పెంచుకునే సమయంలో పెట్టుబడి ఆదా చేసుకోవ్చని, ముఖ్యంగా కూలీల కొరత అధిగమించచ్చు అన్నారు. నాటు వేసే పద్ధతితో పోలిస్తే నేరుగా విత్తుకున్న వరి 10 నుంచి 15 రోజుల ముందుగానే కోతకి వస్తుందని, ఎకరానికి రూ.ఆరు నుంచి ఏడు వేల ఖర్చు ఆదా చేయవచ్చని తెలిపారు. ఏఈవో సురేష్, నాయకుడు ప్రకాశ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఉద్యమ కేసులు మాఫీ కాకపోవడం బాధాకరం



తెలంగాణ ఉద్యమంలో పోలీసు కేసు కారణంగా కోర్టుకు వచ్చిన తెలంగాణ ఉద్యమకారులు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు దాటినా నాటి ఉద్యమ కేసులు మాఫీ కాలేదని తెలంగాణ ఉద్యమకారులు, టీఎన్జీవోల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రానాయక్, చంద్రకాంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2011లో జరిగిన సకల జనుల సమ్మెలో ఆర్టీసీ బస్సులను అడ్డుకుని ప్రజా రవాణాకు ఆటంకం కలిగించారని మహబూబ్‌నగర్ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో వివిధ సెక్షన్లతో నమోదైన కేసులపై బుధవారం రెండో 25 మంది ఉద్యమకారులు కోర్టుకు హాజరైన సందర్భంగా వారు మాట్లాడారు. కేసును ప్రముఖ న్యాయవాది టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ వాదనలు వినిపిస్తున్నారని, కేసులో ఉన్న వారందరు అనారోగ్యంతో బాధపడుతుండగా, కొందరు మంచానికే పరిమితమైన కోర్టుకు రాలేని పరిస్థితిలో ఉన్నారని వారు విచారం వ్యక్తం చేశారు. తిరిగి మరోమారు జనవరి 31కి వాయిదా వేశారని, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కలుగజేసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కేసులను మాఫీ చేయించాలని వారు విజ్ఞప్తి చేశారు.

22 నుంచి రాష్ట్ర స్థాయి క్రాస్‌కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు

కల్వకుర్తి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : పదవ రాష్ట్ర స్థాయి క్రాస్ కంట్రీ అథ్లెటిక్స్ పోటీలు కల్వకుర్తిలో నిర్వహిస్తున్నట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి స్వాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి పట్టణంలో ఈనెల 22న నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు రాష్ట్ర నలుమూలల నుంచి 1200 మంది క్రీడాకారులు హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు. పట్టణంలోని నెహ్రూ చౌరస్తా నుంచి మహబూబ్‌నగర్ చౌరస్తా వరకు నిర్వహించే క్రాస్ కంట్రీ పోటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏపీ జితేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, తెలంగాణ ఒలింపిక్ జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, షాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ రాజేష్‌రెడ్డి ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు.

చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి



పొలిశెట్టి శ్రీను (ఫైల్)

ఖిల్లాఘణపురం/ భూత్పూర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వాగులో చేపటల వేటకు వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురంలో జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండల కేంద్రానికి చెందిన పొలిశెట్టి శ్రీను (33) మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. ఈ నెల 16న మేస్త్రీ పనికి వెళ్తున్నట్లు తల్లి చిన్న వెంకటమ్మకు చెప్పాడు. కానీ భూత్పూర్ మండలం, పాత మొల్గర గ్రామ శివారులోని వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. ఒడ్డుపై తన టీవీఎస్ వాహనాన్ని నిలిపి, వాగులో దిగి చేపలు పడ్తుండగా ప్రమాదవశాత్తు వల నడుముకు చుట్టుకుని నీటిలో మునిగి మృతి చెందాడు. సాయంత్రం అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబసభ్యులు చుట్టు పక్కల ఇళ్లల్లో వెతికారు. ఈ నేపథ్యంలో మూడు రోజులుగా వాగు ఒడ్డున టీవీఎస్ వాహనాన్ని, పక్కనే దస్తులు ఉండటంతో బుధవారం గ్రామస్థులకు అనుమానం వచ్చి, పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు విచారణ చేపట్టారు. వాహనం నెంబర్ ద్వారా మృతుడి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలిపారు. వాగులో గాలించగా, శ్రీను మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు తల్లి వెంకటమ్మ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

'మార్కెట్ అభివృద్ధికి సహకరించాలి'

అచ్చంపేటటౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం సహకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును బుధవారం అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కలిసి కోరారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి, అదనపు గోదాముల నిర్మాణం తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశామన్నారు. ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ నాయకుడు మల్లేష్ ఉన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన శివకుమార్

కల్వకుర్తి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డిని స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. 'ఒకే దేశం ఒకే ఎన్నికలపై' మంత్రితో చర్చించినట్లు తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను మంత్రి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారిలు ఆవిష్కరించారని పేర్కొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌ను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు

కల్వకుర్తి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డిని పీఏసీఎస్ చైర్మన్లు తలసాని జనార్దన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డిలు బుధవారం కలిశారు. సహకార సంఘాలలో రుణమాఫీ కాని రైతుల జాబితాను చైర్మన్‌కు అందజేశారు. రైతులకు రుణమాఫీ అయ్యేలాచూడాలని వారు కోరారు. వినతి పత్రం సమర్పించిన వారిలో గురువయ్యగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

నిబంధనల ప్రకారం సౌకర్యాలు

పునరావాస గ్రామాల ప్రజలకు పరిహారం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి



పెద్దకొత్తపల్లి బాచారం అటవీ ప్రాంతంలో పునరావాసం ఏర్పాటు కోసం క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు సువర్ణ, ఇతర అధికారులు

కొల్లాపూర్/ పెద్దకొత్తపల్లి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు కోర్ ఏరియాలో ఉన్న గ్రామాల ప్రజలను మైదాన ప్రాంతాలకు తరలించి వారికి ఎన్‌టీసీ నిబంధన ప్రకారం సౌకర్యాలు కల్పిస్తామని అటవీ శాఖ పీసీసీఎఫ్ సువర్ణ వెల్లడించారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని సోమశిల గ్రామంలో కృష్ణానది తీరప్రాంతాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ... అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు కోర్ ఏరియాలో నివాసముంటున్న వారిని మైదాన ప్రాంతాలకు తరలించి పరిహారం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. ఫారెస్టు ఏరియాను డీ రిజర్వ్ చేసి వారికి ఆ ఏరియాలో నివాస గృహం కట్టుకునేలా అవకాశం కల్పిస్తామన్నారు. 100 హెక్టార్లు దాటితే స్టేట్ నోడల్ అధికారి పరిశీలన ఉంటుందని, ఆ పనిపై తాను ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. నాలుగు హెక్టార్లు అయితే ఫారెస్టు కన్జర్వేటర్ డీఎఫ్‌వో పరిశీలన ఉంటుందన్నారు. పునరావాస గ్రామాల ప్రజలతో మాట్లాడానని వారందరూ సంతోషంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. పునరావాస ప్రదేశాలను పరిశీలించి పూర్తి నివేదిక తయారు చేసి ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామన్నారు. వారి అనుమతితో పనులు ప్రారంభమవుతాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి రిలీఫ్ ప్యాకేజీ కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. అదే విధంగా సోమశిల కృష్ణానది తీరాన ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని, ఇప్పటికే నేషనల్ హైవే ప్రాజెక్టు తో పాటు సోమశిల కృష్ణానదిపై కేబుల్ బ్రిడ్జి ప్రతిపాదనలు అటవీశాఖ దృష్టికి వచ్చాయని తెలిపారు. ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళిక ఉందని ఆమె తెలిపారు. ఆమె వెంట ఎఫ్‌డీపీటీ రాంబాబు, డీఎఫ్‌వో రోహిత్, ఎఫ్‌డీవోస్ తిరుమల రావ్, రామ్మూర్తి, రామ్మోహన్, ఎఫ్ఆర్‌వో చంద్రశేఖర్, ఈశ్వర్, ముజీబ్ గోరి, కాశన్న, శివ, బయన్న తదితరులు ఉన్నారు.

బాచారం అడవిలో అప్పర్‌ప్లాట్ గ్రామాలకు పునరావాసం

అమ్రాబాద్ అభయారణ్యంలోని పులుల సంరక్షణ కోసం అప్పర్ ప్లాట్‌లోని నివాస గ్రామాలైన కుడి చింతలబైలు, సార్లపల్లి, తాటిగుండాల, కొల్లంపెంట గ్రామాల ప్రజలకు పెద్దకొత్తపల్లి మండలం బాచారం అడవిలో పునరావాసం కల్పించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (కంపా)సువర్ణ వెల్లడించారు. బుధవారం ఆమె ఎఫ్‌డీపీటీ, సీఎఫ్ రాంబాబు, డీఎఫ్‌వో రోహిత్ గోపిడి, ఎఫ్‌డీవో తిరుమల్‌రావు, ఎఫ్‌డీవో రామ్మోహన్, అమ్రాబాద్ ఎస్డీవో రామ్మూర్తి, ఫారెస్టు రేంజర్లు చంద్రశేఖర్, ఈశ్వర్‌తో కలిసి బాచారం అడవీప్రాంతాన్ని పరిశీలించారు. ప్రభుత్వం కల్పించనున్న పునరావాసం పట్ల అప్పర్‌ప్లాట్ గ్రామాల ప్రజలు సుముఖత వ్యక్తం చేసినట్లు పీసీసీఎఫ్ సువర్ణ వెల్లడించారు. మెరుగైన పునరాసం ప్యాకేజీ కింద కుటుంబానికి సాగుభూమి, నివాస స్థలం, కొంత ఆర్థిక సహాయాన్ని చేయనున్నట్లు ఆమె వివరించారు. అటవీ శాఖ భూమిని రెవెన్యూకు బదలాయించామని ఆమె తెలిపారు. క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నివేదికను రూపొందించి పోర్టల్ ద్వారా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పంపనున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

మొక్కల పెంపకం ప్రతీ ఒక్కరి బాధ్యత

- వనపర్తి జిల్లా డీఆర్‌డీవో ఉమాదేవి

ఆత్మకూరు ,డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి):నర్సరీలలో మొక్కలు పెంపకం బాధ్యత గా భావించి నిర్దేశించిన లక్ష్యం మేరకు నాణ్యమైన మొక్కలను పెంచాలని వనపర్తి జిల్లా డీఆర్‌డీవో ఉమాదేవి పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని మూలమల్లలో నర్సరీని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వన మహోత్సవంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఈత, తాటి మొక్కలు నాటాలని ఆమె తెలిపారు. అందుకు అనుగుణంగా అత్యధికంగా ఈత, తాటి మొక్కలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. మొక్కలు పెంచి రైతులకు అందజేస్తే రైతులు పొలం గట్లపై పెంచుకునే అవకాశం ఉందన్నారు. ఈత తాటి మొక్కలు పెంచడం వల్ల కల్తీ కల్లును నివారించి స్వచ్ఛమైన కల్లు అందించే అవకాశం ఉందని తెలిపారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ కాలుష్యం నివారణతో పాటు స్వచ్ఛమైన ఆక్సిజన్ సకాలంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విజయ భాస్కర్ రెడ్డి , అమరచింత ఏపీఎం శ్రీనివాస్, ఈసి అక్షిత, ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ తో పాటు పలువురు పాల్గొన్నారు.



మూలమల్ల నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కె.సీతారామారావు

నాగర్‌కర్నూల్ టౌన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో వివిధ ప్రాజెక్టుల చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో సర్వే లాండ్స్ రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎంజీకేఎల్ఐ, పీఆర్ఎల్ఐ, మార్కండేయ, అచ్చంపేట ప్రాజెక్టు, డిండి ప్రాజెక్టు తదితర సాగునీటి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎంజీకేఎల్ఐ ప్రాజెక్టుకు 25247.13 ఎకరాలకుగాను 21613.87 ఎకరాల భూమి సేకరించామని, ఇంకా 3633.26 ఎకరాలు సేకరించాల్సి ఉందన్నారు. అదేవిధంగా నేషనల్ హైవే 167కు సంబంధించిన భూసేకరణ కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంజీకేఎల్ఐ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణారెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యాదగిరి, ఆర్డీవోలు సురేష్, మాధవి, శ్రీను, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వ భూములను రిజిస్ట్రేషన్ చేశారని డీఐజీ కార్యాలయంలో ఫిర్యాదు



హైదరాబాదులో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సబ్ రిజిస్ట్రార్ రవీందర్‌కు ఫిర్యాదు చేస్తున్న కాశపోగురాజు

అలంపూరుచౌరస్తా, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : అలంపూరు ఇన్‌చార్జి సబ్ రిజిస్ట్రార్ ఇబ్రహీంపై చర్యలు తీసుకోవాలని జడ్పీటీసీ మాజీ సభ్యుడు కాశపోగురాజు, ఎమ్మార్పీఎస్ జయరాజ్ తదితరులు కలిసి హైదరాబాదులోని డీఐజీ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేశారు. రెగ్యులర్ రిజిస్ట్రార్‌గా ఉన్న అధికారిణి సెలవుపై పంపించి ఇక్కడి అధికారులు రైటర్లతో కుమ్మక్కై ప్రభుత్వ భూములున్న సర్వే నెంబరు 250, 273లతో పాటు అక్రమ వెంచర్లలోని స్థలాలను ఇంటి నెంబర్ల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

- కల్వకుర్తి సీఐ బీ నాగార్జున



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కల్వకుర్తి సీఐ బీ నాగార్జున

కల్వకుర్తి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి రాణించాలని కల్వకుర్తి సీఐ బీ నాగార్జున అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యం చేకూరుతుందన్నారు. కల్వకుర్తి పట్టణంలోని స్టేడియంలో జిల్లాస్థాయి క్రీడా పోటీలను బుధవారం కల్వకుర్తి సీఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోను రాణిస్తే ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యం సైతం పొందవచ్చని సీఐ పేర్కొన్నారు. క్రీడల్లో జిల్లాలోని 600 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో సీతారాంనాయక్, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, వెల్దండ మాజీసర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి మునిసిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, పలువురు పీఈటీలు, నాయకులు తదితరులు ఉన్నారు.

క్రైం కార్నర్

విలియంకొండలో
దొంగల హల్‌చల్


దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎస్‌ఐ మంజునాథ్‌రెడ్డి

కొత్తకోట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): దొంగలు హల్‌చల్ సృష్టించి అందిన కాడికి దోచుకెళ్లిన సంఘటన వనపర్తి జిల్లా కొత్తకోట మండలం విలియంకొండ తండాలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి వివరాల మేరకు.. ఆ తండాకు చెందిన ముడావత్ రవినాయక్, పత్లావత్ రాజు, పత్లావత్ బాబు జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లారు. తాళం వేసిన ఇళ్లను గమనించిన దొంగలు తాళాలు విరగ్గొట్టి ఇంటిని సోదించారు. రవినాయక్ ఇంట్లో ఉన్న తులం బంగారు ఆభరణాలు, రాజు ఇంట్లో 22 తులాల వెండి ఆభరణాలు, బాబు ఇంట్లో 20 వేల రూపాయలు ఎత్తుకెళ్లారు. తలుపులు తెరుచుకొని ఉన్న ఇళ్లను చూసి పక్కింటి వారు సమాచారం ఇచ్చారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ముగ్గురు వాళ్ల ఇళ్లను పరిశీలించి దొంగతనం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మూసాపేట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం అడ్డాకుల మండలంలోని జాతీయ రహదారి కాటవరం శివారులో లభ్యమైన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు కథనం ప్రకారం.. జాతీయ రహదారి కాటవరం శివారులో 35నుంచి 40 ఏళ్ల వయస్సు కల్గిన ఒక గుర్తు తెలియని పురుష వ్యక్తి మృతదేహం దాదాపు మూడు నుంచి నాలుగు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చన్నారు. మృతదేహంపై చొక్కా లేకుండా కేవలం బూడిద రంగు ప్యాంటు కల్గి ఉందన్నారు. ఈ మేరకు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేశామన్నారు. మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని మార్చురీలో ఉంచామని, ఎవరికైనా ఆచూకీ తెలిస్తే అడ్డాకుల ఎస్సై, సీఐకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

● గద్వాల క్రైం, (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తి(40) మృతదేహం లభ్యమైనట్లు పట్టణ ఎస్‌ఐ కళ్యాణ్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బస్టాండ్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని సమాచారం మేరకు అక్కడికి వెళ్లి శవాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. ఇతర వివరాలకై పట్టణ ఎస్‌ఐని సంప్రదించాలని ఆయన కోరారు.

చెరువులో ట్రాక్టర్ బోల్తా

అయిజ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండల పరిధిలోని చిన్నతాండ్రపాడు చెరువులో బుధవారం ఉదయం ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో బానుప్రకాష్‌గౌడు తన కాంట్రాక్టర్‌తో కలిసి ఇంటి నుంచి చెరువు గట్టు మీదుగా పొలం వెళుతున్న క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి చెరువులోకి దూసుకెళ్లింది. డ్రైవర్ గాయాలతో బయటపడ్డాడు.

చిరుత దాడిలో గేదె మృతి

దోమలపెంట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): దొడ్డిలో ఉన్న గేదెపై చిరుత పులి దాడి చేసి చంపివేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం దోమలపెంటలో బుధవారం చోటు చేసుకుంది. దోమలపెంట ఎఫ్‌ఆర్‌వో గురుప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. దోమలపెంటకు చెందిన చిట్టి శ్రీనివాస్‌కు చెందిన గేదెల దొడ్డిలోకి బుధవారం తెల్లవారుజామున చిరుత పులి చొరబడి గేదెపై దాడి చేసి చంపివేసిందని ఆయన పేర్కొన్నారు దొడ్డిలో నుంచి వంద మీటర్ల దూరం అటవీ ప్రాంతానికి లాక్కెళ్లి తినేసిందని ఆయన పేర్కొన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించి నివేదిక ఉన్నాతాధికారులకు పంపించామని ఎఫ్‌ఆర్‌వో పేర్కొన్నారు. దోమలపెంట ఈగలపెంట, పాతాళగంగ, శ్రీశైలం డ్యాం పరిసర ప్రాంతాల్లో చిరుత సంచారం ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళలో బయటికి రావద్దని పేర్కొంటున్నారు. పరిశీలించిన వారిలో డీఆర్‌వో రాఘవేందర్, ఎఫ్‌బీవో భీముడు ఉన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

అమ్రాబాద్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు. అమ్రాబాద్ సీఐ శంకర్ నాయక్ బుధవారం విలేకరులకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల కలుములోనిపల్లి గ్రామానికి చెందిన కలుముల చిన్న బాలయ్య, అదే గ్రామానికి చెందిన సమీప బంధువైన మధుకు ఈ నెల 11న ఇంటి వద్ద ఘర్షణ చోటుచేసుకున్నది.

ఈ ఘర్షణలో చిన్న బాలయ్య తీవ్ర గాయాలపాలై ఈ నెల 14న గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సీఐ తెలిపారు. ఈ సంఘటనపై పోలీసులకు కలుముల మధు అనే వ్యక్తిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. మృతుడు చిన్న బాలయ్య, మధుల ఇళ్లు గ్రామంలో పక్క పక్కనే ఉంటాయి. 11వ తేదీ సాయంత్రం చిన్న బాలయ్య ఇంటి ఆవరణలోకి నీళ్లు వచ్చాయని ఇద్దరి మధ్యన ఘర్షణ చోటుచేసుకున్నది.

మధు కర్రతో కొట్టినట్లు తమ విచారణలో తెలిందని సీఐ వెల్లడించారు. దీనితో గాయాల పాలైన చిన్న బాలయ్యను గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ఈ నెల 14వ తేదీన మృతి చెందాడని సీఐ వివరించారు.

చిన్న బాలయ్య కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

బీడీ కార్మికుల స్థితిగతులపై డీఆర్‌డీవో పీడీ ఆరా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


అమరచింతలో బీడీ కార్మికులతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో పీడీ ఉమాదేవి

అమరచింత, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పొగ చూరుతున్న బతుకులు అనే 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన లభించింది. బుధవారం డీఆర్‌డీవో పీడీ ఉమాదేవి, ఏపీడీ సుల్తాన్ అమరచింతలోని బీడీ కార్మికులను కలిసి వారి స్థితిగతులపై ఆరా తీశారు. ఈ మేరకు ఎస్సీ కాలనీ, పలు ప్రాంతాల్లో పర్యటించి బీడీ కార్మికులకు నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీఎఫ్ ఉండి పింఛన్ రాని వారి వివరాలు, తరచూ వారికి కలిగే ఆరోగ్య సమస్యలు, ఆసుపత్రి సేవలు, కార్మికులకు నెలకొన్న పూర్తిస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో పీడీ మాట్లాడుతూ... బీడీ కార్మికుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వపరంగా వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ఆమె అన్నారు. పింఛన్లు అందని బీడీ కార్మికులను గుర్తించి, పీఎఫ్ పరిశీలించి వివరాలు పంపాలని క్షేత్రస్థాయి అధికారుల డీఆర్‌డీవో ఆదేశించారు. పీడీతో పాటు ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఎం శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

చేనేతకు కరువైన చేయూత

- ఆర్థిక భారంతో నేత కార్మికుల అవస్థలు
- అందని సబ్సిడీ, పెరిగిన రేషం ధరలు
- మార్పులతో మంచి రోజులు రానున్నాయి


ధర పెరిగిన రేషం

మగ్గం నేస్తున్న చేనేత కార్మికురాలు(ఫైల్)


చేనేత పట్టు చీరను చూపిస్తున్న నేత కార్మికుడు భరత్

అయిజ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక భారంతో చేనేత కార్మికులు అవస్థలు పడుతున్నారు. ఒకపక్క పెరిగిన రేషమ్ ధరలు, మరోపక్క అందని ప్రభుత్వ సబ్సిడీ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వృత్తిని ఒదులుకోలేక, ధర పెరిగినా రేషమ్ కొనకుండా ఉండలేక పోతున్నారు. నేతనే తమ వృత్తి, జీవనాధారం కూడాను. చీర తయారీకి ఉపయోగించే రేషం ధరలు అమాంతం రూ. 1000 నుంచి 1500 వరకు పెరిగింది. దీనితో నేతన్న కుదేలవుతున్నాడు.

జిల్లాలో 2,695 జియో ట్యాగింగ్ మగ్గాలు

జోగుళాంబ గద్వాల జిల్లాలో 2,695 జియో ట్యాగింగ్ కలిగిన మగ్గాలు ఉన్నాయి. చేనేత పని, దాని అనుబంధ పనుల్లో దాదాపు మూడు వేలకు పైగా కుటుంబాలు ఉన్నాయి. అత్యధికంగా రాజోళిలో 700కి పైగా కుటుంబాలు ఉన్నాయి. అయిజ, గద్వాల, ఎక్లాస్‌పూర్, మాచర్ల, గట్టు, అలంపూర్, ఆరగిద్ద గ్రామాల్లో మగ్గంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు ఉన్నారు. జిల్లా మొత్తంగా 7,106 మంది కార్మికులు ఉన్నారు. బ్రోకెడ్, బార్డర్, కాటన్, పట్టు, సీకో, పైథానీ, టర్నింగ్ తదితర రకాల చీరలను నేత కార్మికులు నేస్తున్నారు. సామాన్య జీవనం సాగిస్తున్న వీరు పెట్టుబడి సహాయం కోసం ఎదురు చూస్తున్నారు.

పెరిగిన ముడి సరకుల ధరలు

జోగుళాంబ గద్వాల జిల్లాలో 2,240 జియో ట్యాగింగ్ కలిగిన మగ్గాలు ఉన్నాయి. ఈ మగ్గాలపై పట్టు చీరలు, దుప్పట్లు, టవళ్లు, కాటన్ క్లాత్ లాంటి వాటిని తయారు చేస్తున్నారు. ఒక మగ్గంపై నెలకు మూడు చీరలు మాత్రమే తయారు అవుతాయి. పట్టు చీరలకు తయారయ్యే రేషం నెల క్రితం రూ. 3,500 ఉండగా ప్రస్తుతం రూ. 5000 దాటింది. వార్పు(పొగడ) రూ. 5000 ఉండగా రూ. 6,000లకు చేరింది. వార్పు, రేషం ధరలు పెరగటంతో చీర తయారీ ధరలు సైతం పెరగాల్సి వస్తోంది. ఒక్కో చీరపై రూ.1,100 నుంచి రూ. 1,700 అదనంగా చెల్లించాల్సి వస్తోంది. భవిష్యత్‌లో మరింత పెరిగే అవకాశాలు ఉంటాయని భావిస్తూ నేతన్నలు భయపడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వాలు చొరవచూపి పెరుగుతున్న ముడి సరకుల ధరలకు కళ్లెం వేయాలని కార్మికులు కోరుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో సతమతం

చేనేతకు ప్రభుత్వ చేయూత కరువయ్యింది. అందించాల్సిన రాయితీ(సబ్సిడీ)ఇవ్వక పోవటంతో అధిక భారం పడి ఆర్థిక ఇబ్బందులతో సతమతం కావాల్సి వస్తోంది. ఈ ముడి సరకుల కొనుగోలుపై గత ప్రభుత్వం 40 శాతం సబ్సిడీ అందించేది. దీని కారణంగా ధరలు పెరిగినప్పటికి కార్మికులకు పెద్దగా ఇబ్బంది అనిపించేది కాదు. ఇందులో 40 శాతం ప్రభుత్వం, 60 శాతం కార్మికుడు చెల్లిస్తుండటంతో ఇబ్బంది అనిపించేది కాదు.

ప్రస్తుత ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వక పోవటంతో మొత్తాన్ని కార్మికుడే భరించాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 15 శాతం సబ్సిడీ గురించి పెద్దగా ఎవరికీ తెలియకపోవటం, అవగాహన లేకపోవటంతో అటువైపు ఎవరూ వెళ్లటం లేదు. దీనికి సంబంధించిన జీఎస్టీ బిల్లులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి వస్తుండటంతో ఎవరూ కూడా ఇటు వైపు చూడటం లేదు.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 15 శాతం సబ్సిడీపై అవగాహన లేకపోవటం, రాష్ట్ర ప్రభుత్వం అందించే 40 శాతం సబ్సిడీకి ప్రస్తుతం స్వస్తి చెప్పటంతో నేతన్నలు రేషం కొనుగోలుపై ఆర్థికంగా చితికి పోతున్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం



రాష్ట్ర ప్రభుత్వం అందించే ముడి సరకుల కొనుగోలు సబ్సిడీ విషయం సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. త్వరలో శుభవార్త వినే అవకాశం ఉంది. చేనేత కార్మికులకు జరగాల్సిన మంచి అంతా త్వరగా జరుగుతుంది. కార్మికులు దిగులు చెందాల్సిన పని లేదు.

\- గోవిందయ్య, ఏడీ, చేనేత, జౌళి శాఖ

గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ చాటాలి

- ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, డిసెంబర్ 18 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ టోర్నీలో గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ చాటాలని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్న సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలను మూడో రోజు ఆయన హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నదని తెలిపారు. జిల్లాలో ప్రతిభ గల క్రీడాకారులకు కొదవలేదని, ప్రతి క్రీడా అంశంలో క్రీడాకారులు రాణిస్తున్నారన్నారు. ఆయా క్రీడా అంశాల్లో క్రీడాకారులు ప్రతిభ చాటి విజయానికి కృషి చేయాలన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు విజేతగా నిలువాలని ఆకాంక్షించారు. ఆర్చరీ పోటీలను డీవైఎస్‌వో శ్రీనివాస్ ప్రారంభించారు. ఫుట్‌బాల్, కరాటే ఆర్చరీ క్రీడా అంశాల్లో పోటీలు జరిగాయి. జిల్లా ఒలింపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తిగౌడ్, టీజీపీడీ, పీఈటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దూరమర్ల నిరంజన్, జిల్లా ఖోఖో సంఘం ప్రధాన కార్యదర్శి విలియం, వాలీబాల్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ చెన్నవీరయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు వడెన్న, నిరంజన్‌రావు, ఆనంద్, భానుకిరణ్, మోయిన్, కృష్ణ, రామకృష్ణ, సీనియర్ కరాటే మాస్ట ర్లు తాజుద్దీన్, కృష్ణయ్య, ఇలియాజ్, శం కర్‌నాయక్, బాలు, అశ్వాక్, కోచ్ సునీల్ పాల్గొన్నారు.


ఫుట్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటేశ్


ఆర్చరీ పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో శ్రీనివాస్

ఫుట్‌బాల్ విజేత మహబూబ్‌నగర్, జడ్చర్ల

సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు జరిగిన పోటీల్లో ఫుట్‌బాల్ బాలుర విభాగంలో మహబూబ్‌నగర్ అర్బన్ జట్టు 2-1 గోల్‌తేడాతో జడ్చర్లపై, బాలికల విభాగంలో జడ్చర్ల జట్టు 1-0తో మహబూబ్‌నగర్ అర్బన్‌పై గెలిచాయి. బాలుర విభాగంలో మహబూబ్‌నగర్ అర్బన్, బాలికల విభాగంలో జడ్చర్ల జట్లు విజేతగా నిలిచాయి.

ఆర్చరీ విజేతలు: ఆర్. సుజాత, సునీత

కరాటే విజేతలు: బాలుర విభాగంలో.. శివప్రసాద్, శ్రీకర్‌రెడ్డి, విశాల్, తేజవర్ధన్, అభిలాష్, బాలేషరిఫ్, చందు, అర్షజమీల్, మైనొద్దీన్, లక్ష్మణ్, హుజేఫ్, బాలికల విభాగంలో.. తస్లీమ్, గాయత్రి, వైష్ణవి, మహిమానిత, అయేషతస్లీమ్, వీణ

రెండో రోజూ
కొనసాగిన సీఎం కప్ క్రీడలు


జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో హాకీ ఆడుతున్న క్రీడాకారులు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ ఆటల పోటీలు జిల్లా కేంద్రంలోని బాలకిష్టయ్య క్రీడా ప్రాంగణంలో రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా బుధవారం క్రీడాకారులకు ఫుట్‌బాల్, హాకీ, వాలీబాల్, చెస్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలకు మొత్తం 1000 మంది క్రీడాకారులు హాజరైనట్లు పేర్కొన్నారు. వాలీబాల్ బాలుర విభాగంలో మొదటిస్థానం మదనాపూర్ నిలువగా రెండో స్థానంలో వీపనగండ్ల ఉన్నట్లు తెలిపారు.

వాలీబాల్ బాలికల విభాగంలో మొదటిస్థానంలో ఆత్మకూరు అర్బన్ రెండవ స్థానంలో ఆత్మకూరు రూరల్ నిలిచినట్లు వివరించారు. చెస్ సబ్ జూనియర్ బాలుర విభాగంలో మొదటి స్థానంలో చేతన్ సాగర్ వనపర్తి ఉండగా రెండవ స్థానంలో రాబిష్(వనపర్తి)నిలిచినట్లు తెలిపారు. చెస్ సబ్ జూనియర్ ఫైనల్‌కు దుర్గ, శ్వేత, వైష్ణవి చేరుకున్నారన్నారు. బ్యాడ్మింటన్ సబ్ జూనియర్ బాలికల విభాగంలో విజయలక్ష్మి, హర్షిత జూనియర్ విభాగంలో వైష్ణవి, సనాబేగం, సబ్ జూనియర్ బాలుర విభాగంలో ప్రథమ స్థానంలో గాంధీ, ద్వితీయ స్థానంలో జోగేంద్ర నిలిచినట్లు తెలిపారు. జూనియర్ విభాగంలో ప్రథమ స్థానంలో సంతోష్, ద్వితీయ స్థానంలో ఆకాష్ నిలిచినట్లు పేర్కొన్నారు. పెబ్బేరు, వీపనగండ్ల ఫుట్‌బాల్ జట్టు ఫైనల్ చేరినట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా హాకీ పోటీలలో పాల్గొనడానికి వనపర్తి జిల్లా హాకీ పురుషుల జట్టు ఎంపికైందన్నారు.

పునరావాస లబ్ధిదారుల జాబితా విడుదల

- అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయొచ్చు
- ఎఫ్‌ఆర్‌వో గురుప్రసాద్

దోమలపెంట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): అమ్రాబాద్ అభయారణ్యంలో ఉన్న గ్రామాల ప్రజలను మైదాన ప్రాంతాలకు తరలించేందుకు రంగం సిద్ధం చేశామని దోమలపెంట ఎఫ్‌ఆర్‌వో గురుప్రసాద్ అన్నారు. బుధవారం అమ్రాబాద్ మండలం వటవర్లపల్లి గ్రామం నుంచి 773 మంది పునరావాసం కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 633 మందిని అర్హులుగా గుర్తించారు. ఈనెల 16న ఎస్‌డీఎల్‌సీ కమిటీలో 520 మంది ఇందుకు అంగీకరించారు. 113 మంది సంతకాలు చేయకపోవడంతో వారి పేర్లనూ జాబితా నుంచి తొలగించామన్నారు. లబ్ధిదారుల జాబితాను గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డుపై అంటించామని పేర్కొన్నారు. పునరావాస లబ్ధిదారుల ఎంపిక కోరుకున్న ప్యాకేజీ వర్తించనివారు డిసెంబరు 18 నుంచి రెండు వారాల్లోగా నేరుగా అచ్చంపేట డీఎఫ్‌వోకు, అమ్రాబాద్ ఎఫ్‌డీవోలకు ఫిర్యాదు చేయవచ్చని ఎఫ్ ఆర్‌వో పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా పునరావాసం కోరుకునేవారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చ న్నారు. ఎఫ్ఎస్‌వో ధర్మనాయక్, పంచాయతీ కా ర్యదర్శి రాంబాబు, అటవీశాఖ అధికారులు శి ల్ప, బాలయ్య గ్రామస్థులు ఉన్నారు.


వటవర్లపల్లిలో లబ్ధిదారుల జాబితా విడుదల చేస్తున్న అటవీశాఖ అధికారులు

చెంచులకు దుప్పట్ల పంపిణీ


చెంచులకు రగ్గులను పంపిణీ చేస్తున్న దాతలు

మన్ననూర్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నల్లమల అటవీ ప్రాంతంలోని సంగిడి గుండాల, మేడిమాల్కల లోతట్టు చెంచు పెంటల్లో 75 ఆదివాసీ గిరిజన కుటుంబాలకు హైదరాబాద్‌కు చెందిన రాచర్ల శివ, వివేక్‌రెడ్డి, మధన్ రెడ్డి, మహేష్‌ల మిత్రబృందం ఆధ్వర్యంలో ఉలన్ రగ్గులను బుధవారం పంపిణీ చేశారు. నల్లమలలో ఎముకలు కొరికే చలిలో ఆదివాసీ బిడ్డలు వణికిపోతూ ఇబ్బంది పడుతూ ఉన్న విషయాన్ని గమనించిన మిత్రబృందం సభ్యులు రూ.32 వేలు వెచ్చించి ఉలన్ రగ్గులను కొనుగోలు చేసి చెంచులకు అందజేశారు. ప్రతీ ఏటా చలికాలంలో తమకు రగ్గులు, దుప్పట్లను పంపిణీ చేసి ఔదార్యాన్ని చాటుతున్న దాతలకు స్థానిక చెంచులు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అచ్చంపేట నియోజకవర్గ సీనియర్ పాత్రికేయుడు చారగొండ బాలకృష్ణ పాల్గొన్నారు.

డీసీసీబీలో రూ.400కోట్లకు చేరుకున్న డిపాజిట్లు

- చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి


మహాజనసభలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి

పాలమూరు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): నవంబరు 30వ తేదీ నాటికి డీసీసీబీలో డిపాజిట్లు రూ.400 కోట్లకు చేరుకున్నాయని డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జి ల్లా కేంద్రంలోని డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో మహాజన సభ సమావేశం డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటివరకు బ్యాంకు ద్వారా రూ.670కోట్ల స్వల్పకాలిక రుణాలు, రూ.170కోట్ల దీర్ఘకాలిక రుణాలు, రూ.286కోట్ల రుణాలను వివిధ ప్రయోజనాలకు రైతులు, వినియోగదారులకు అందజేశామని తెలిపారు. రుణవసూళ్లలో ప్రగతిని కనబరుస్తూ ఆర్‌బీఐ నుంచి వీక్‌బ్యాంక్ స్టేటస్ తొలగిపోయేలా ఉద్యోగులు కృషి చేశారని చెప్పారు. ఆర్‌బీఐ అనుమతితో త్వరలోనే బ్యాంకు వినియోగదారులందరికి మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు అందుబాటులోకి వస్తున్నాయని వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31నాటికి రూ.1800 కోట్ల టర్నోవర్ బిజినెస్‌ను లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు కోరమోని వెంకటయ్య, సీఈవో పురుషోత్తంరావు, డైరెక్టర్లు, ఉమ్మడి జిల్లా పీఏసీఎస్ సంఘాల అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

'మైనార్టీలపై దాడులు, హింసను వ్యతిరేకిద్దాం'

పాలమూరు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచవ్యాప్తంగా మైనారిటీలపై జరుగుతున్న దాడులు, హింసను వ్యతిరేకించాలని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం ఆహ్వాన సంఘం సభ్యులు కె.లక్ష్మణ్‌గౌడ్, ఎస్.జగపతిరావు, ఎం.రాఘవాచారి, హనీఫ్‌అహ్మద్, కె.వామన్‌కుమార్‌లు పిలుపునిచ్చారు. వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ పేర్కొన్నారు. వేల ఏళ్ల చరిత్రలో ప్రపంచ మానవులు ఎన్నో విజయాలు సాధించారు.. విజయాలు ప్రజల మధ్య శాంతితో కూడిన స్నేహం, సహోదర సంబంధాలు బాగున్నప్పుడే సాధ్యమైందని తెలిపారు. అందుకని అన్ని దేశాల ప్రభుత్వాలు, పాలక, విపక్ష పార్టీలు ప్రజల మధ్య స్నేహ సంబంధాల ఉన్నతికి సుఖసంతోషాల సాధనకు మాత్రమే పాటుపడాలని పేర్కొన్నారు. సామ్రాజ్యవాదం ప్రపం చీకరణ విధానాల అమలును ముందుకు తెచ్చిన తరువాత ప్రపంచమంతటా అధికార రాజకీయాల కోసం మతాన్ని ఉపయోగించకోవటం, మత విద్వేషాలు రెచ్చ గొట్టడం తీవ్రమైందని తెలిపారు.

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో హిందువుల మీద జరుగుతున్న దాడులు, భారత దేశంలో ముస్లింలు, క్రైస్తవులు, సిక్కుల మీద జరుగుతున్న దాడులు, ఆయా మైనారిటీల అభద్రతకు కారణమవుతు న్నాయని తెలిపారు. ప్రభుత్వాలు మత విద్వేషాలను రెచ్చగొట్టకూడదని హెచ్చరించారు.

24న క్రికెట్ పురుషుల జట్ల ఎంపిక

పాలమూరు యూనివర్సిటీ, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలల విద్యార్థులుకు ఈ నెల 24న క్రికెట్ పురుషుల జట్లను ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సౌత్‌జోన్ గేమ్స్ పోటీలకు ఎంపికలను నిర్వహిస్తున్నట్లు బుధవారం పీయూ పీడీ శ్రీనువాస్ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జనవరి మొదటి వారంలో తమిళనాడులోని యూనిరవర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో జరిగే సౌత్ జోన్ గేమ్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

న్యూస్ బాక్స్

కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా మైనార్టీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కోసం అర్హులైన మైనార్టీలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సుబ్రమణ్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ముస్లిం, జైన్, బుద్దిస్ట్, పార్సీ, సిక్కు మహిళలు ఈ నెల 31వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి, ఫారాలను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే వారు కనీసం 5వ తరగతి చదివి వయసు 18 నుంచి 55 ఏళ్ల లోపు ఉండాలని తెలిపారు. వార్షికాదాయం గ్రామీణులకు రూ.2 లక్షల లోపు పట్టణ వాసులకు రూ.1.50లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ ఎంపిక

రేవల్లి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగపూర్‌లో బుధవారం బీజేపీ నాయకులు బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మండల ఇన్‌చార్జి గంధం ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో అజయ్‌గౌడు, జమ్ములు, పరుశరాం, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

వనపర్తి రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : పోలీసులు అన్యాయంగా అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమరణ నిరాహార దీక్ష నాయకుడు వీరపాగ రామకృష్ణ మహరాజ్ మండిపడ్డారు. పోలీసు చర్యను నిరసిస్తూ ఖండిస్తూ బీఎస్పీ నాయకులు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజల కష్టాలను కన్నీళ్లను తొలగించి వాళ్లను ఆత్మగౌరవంగా జీవించే విధంగా తమ పరిపాలన కొనసాగించాలని అన్నారు. అశోక్, కురుమన్న, ఎల్లయ్య, బలరాం, రవి, విజయ్, లక్ష్మణ్, తారక్, మధు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

శ్రీరంగాపురం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన ధర్మరాజు నాయుడు మృతి చెందడంతో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బాధిత కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీహరిరాజు, గోవిందు, పలువురు పరామర్శించారు.

మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ

పెబ్బేరు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని స్వామి రామనంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ సాయిలక్ష్మీ కుట్టు మిషన్ శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో విహారి కృష్ణ, శ్రీరామ కిశోర్ దేవేంద్రమ్మ, జ్యోతి, కరుణశ్రీ, సరోజ, సువర్ణ, శారద, పుష్పలత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

పెద్దమందడి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జంగమయపల్లికి చెందిన హరికృష్ణకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదిత్యరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పెంటన్న, బాలచందర్, రఘు పాల్గొన్నారు.

కొత్తకోట ఎస్ఐ బదిలీ

కొత్తకోట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్ఐగా రెండేళ్ల విధులు నిర్వహించిన మంజునాథ్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అటాచ్‌గా ఉన్న ఎస్ఐ ఆనం ద్ బదిలీపై వచ్చారు. మంజునాథ్‌రెడ్డి ఎస్పీ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

వాలీబాల్ విజేత మదనాపురం జట్టు

మదనాపురం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): సీఎం కప్ జిల్లా స్థాయి వాలీబాల్ విజేతగా మదనాపురం జట్టు విజయం సాధించింది. సీఎం కప్ మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. బుధవారం జరిగిన వాలీబాల్ ఫైనల్‌లో వీపనగండ్లపై మదనాపురం విజయం సాధించింది. ఈ నెల 20న ఉమ్మడి జిల్లాలో జరిగే పోటీలో జిల్లా తరఫున మండల టీమ్ ప్రాతినిథ్యం వహిస్తుందని మండల విద్యాధికారి ఫారుఖ్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన అభినందించారు.

ఇళ్లు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి

పెబ్బేర్ రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుభాష్ చౌరస్తా నుంచి దళితవాడ వరకు బీటీ రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి పురపాలక ఛైర్‌పర్సన్ కరుణశ్రీ కలెక్టర్ ఆదర్శ్‌సురభికి బుధవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పెబ్బేర్-వనపర్తి బీటీ రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి పీజేపీ కెనాల్ వెంట ఉన్న నీటిపారుదలశాఖ అధికారుల ఆధీనంలో ఉన్న ఖాళీ స్థలాల్లో బాధితులకు నివాస స్థలాలను ఇచ్చి ఇళ్లను నిర్మించాలని తెలిపారు.

పేరుకే సర్వీస్ రోడ్డు

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హైవే అథారిటీ
- పట్టించుకోని ప్రభుత్వం
- నిత్యం ట్రాఫిక్ అంతరాయంతో ఇబ్బందులు


బైపాస్‌కు ఓ వైపున కనబడని సర్వీస్ రోడ్డు ఆనవాలు

కొత్తకోట, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి విస్తరణలో భాగంగా కొత్తకోట సమీపంలో బైపాస్ రోడ్డు వేశారు. రోడ్డుకు ఇరువైపులా సర్వీస్ రోడ్డును వేసి పట్టణంలో వాహనాల రద్దీని నివారించాలన్న లక్ష్యాన్ని హైవే అథారిటీ అధికారులు విస్మరించారు. 2010లో రహదారి నిర్మిస్తున్న సందర్భంగా పనుల అవసరం కోసం సిమెంట్, కడ్డీలు, మట్టి, రాయి తీసుకొచ్చే వాహనాలు రాకపోకల కోసం రహదారికి ఇరువైపులా మట్టి రోడ్డు వేశారు. దాన్నే సర్వీస్ రోడ్డుగా హైవే అధికారులు నామకరణం చేసి వదిలేశారు. అప్పటి నుంచి నేటి వరకు హైవే అథారిటీ అధి కారులు బీటీ సంగతి ఏమోకాని గంప మట్టి వేసిన దాఖలాలు లేవు.

వాహనాలన్నీ పట్టణంలోనే..

పట్టణంలో వాహనాల ప్రమాదాలు, రద్దీని నియంత్రించడానికి బైపాస్ రోడ్డు వేశారు. కానీ సర్వీస్ రోడ్డు అభివృద్ధిలోకి రాకపోవడంతో వాహనాలు అన్ని పట్టణంలోనే ప్రయాణిస్తున్నాయి. కురుమూర్తి జాతర, చెరుకు పంట సీజన్ వస్తే పట్టణ ప్రజలకు చుక్కలు కనబడుతాయి. చెరుకును వాహనాలకు నిండుగా తీసుకొని పట్టణంలో వెళుతుంటే ఎదురుగా వచ్చే వాహనం పక్కకు నిలుపుకోవాల్సి ఉంది. హైదరాబాద్, కర్నూల్ నగరాల నుంచి వచ్చే వాహనాలు మదనాపురం, ఆత్మకూర్, అమరచింత మండలాల నుంచి హైదరాబాద్, కర్నూల్ వెళ్లే వాహనాలు కొత్తకోట నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి.

పట్టణాలకు వెళ్లే వాహనాలను మళ్లించండి



మదనాపురం, ఆత్మకూర్ మండలాల నుంచి హైదరాబాద్, కర్నూల్ పట్టణాలకు వెళ్లే వాహనాలను కొత్తకోటలోకి రాకుండా మళ్లించాలి. సర్వీస్ రోడ్డు మంచిగా ఉంటే చెరుకు లోడుతో వచ్చే వాహనాలు అటుగా వెళితే పట్టణంలో వాహనాల రద్దీ తగ్గుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ రహదారి అధికారులతో మాట్లాడి సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేసేందుకు కృషి చేయాలి.

- జలేంధర్‌రెడ్డి, కొత్తకోట

పట్టించుకోని ప్రభుత్వం

పట్టణ రోడ్డు పరిస్థితిని క్షేత్రస్థాయిలో గమనిస్తున్న ప్రభుత్వం సర్వీస్ రోడ్ల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. జాతీయ రహదారి విస్తరణ పనులు ముగిసి 24 ఏళ్లు గడుస్తున్న బైపాస్‌లో సర్వీస్ రోడ్డును ఎందుకు బీటీగా మార్చడం లేదని హైవే అథారిటీ అధికారులను ప్రశ్నించిన దాఖలాలు లేవంటే రోడ్ల నిర్మాణాలపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం చేసుకోవచ్చని ప్రజలు అంటున్నారు.

ఆర్పీల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆర్పీలు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ)ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం రిసోర్స్ పర్సన్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్పీలకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రాష్ట్రంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు ఆరు వేల మంది ఆర్పీలుగా పని చేస్తున్నారని తెలిపారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా ఎదిగేందుకు ఆర్పీలు నిత్యం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. అనంతరం కలెక్టర్ ఏవోకు వినతిపత్రం అందించారు. రమేష్, రాములు మునిసిపాలిటీల్లో పని చేస్తున్న మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్ గౌడ్

ఖిల్లాఘణపురం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడిమాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాల నియంత్రణపై ఎస్ఐ సురేష్ గౌడ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండి శ్రద్ధగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలని తెలిపారు. విద్యతోనే సమాజంలో గౌరవం పెరుగుతుందని అన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కుటుంబ సభ్యులకు తెలపాలని చెప్పారు. సెల్‌ఫోన్ వినియోగదారులు ఓటీపీలు బ్యాంకు ఖాతా, ఏటీఎం వివరాలు ఎవరితో పంచుకోవద్దని అన్నారు. గ్రామాల్లో బాల్య వివాహాలను అరికట్టాలని తెలిపారు. 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహం చేస్తున్నట్లు మీ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం నిమిత్తం 100కు డయల్ చేయాలని అన్నారు. విద్యార్థినులను పాఠశాలకు వచ్చే మార్గమధ్యలో ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

గ్రామ పంచాయతీ కార్మికుల దీక్ష

ఖిల్లాఘణపురం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : పంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బుధవారం రోజు దీక్ష చేపట్టారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, చలి తీవ్రత పెరిగిన గ్రామాలను శుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికులు తీవ్రంగా కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. జీతాలు చెల్లించకపోవడంతో జీవనోపాధి కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో వెంకటాచారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భద్రయ్య, పల్లపు శ్రీనివాసులు, జమ్ములు నరసింహ, లక్ష్మి సాయిలమ్మ పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పని చేయాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్


శిక్షణ సెంటర్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

అమరచింత, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్సీ కాలనీలో కొనసాగుతున్న ఉన్నతి ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించి అనంతరం పామిరెడ్డిపల్లి గ్రామంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నర్సరీని డీఆర్‌డీవో ఉమాదేవి, ఏపీడీ సుల్తాన్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ... నర్సరీ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్నారు. మొక్కలు ఎదుగుదల లేకపోవడంతో పాటు నర్సరీ చుట్టు కంచె లేకపోవడంపై అదనపు కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా పని చేయడం లేదని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఉన్నతి ట్రైనింగ్ సెంటర్ ద్వారా మహిళలు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఏటీఎం శ్రీనివాసులు, ఏపీవో రఘు, టెక్నికల్ అధికారులు మల్లికార్జున్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

జమ్ముల తండాకు రోడ్డు మార్గం చూపాలి

వనపర్తి రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): వనపర్తి నుంచి పెబ్బేరుకు వెళ్లే బీటీ రోడ్డు నుంచి జమ్ముల తండాకు వెళ్లేందుకు రోడ్డు మార్గం చూపాలని గణపురం మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నాచహళ్లి శివారులో గల బీటీ రోడ్డు నుంచి జమ్ములతండాకు వెళ్లే మట్టి రోడ్డును ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బీటీ రోడ్డు నుంచి తండాకు వెళ్లే మట్టి రోడ్డు మధ్యలో ఏడు గుంటల పట్టా భూమి ఉన్న రైతుతో మాట్లాడారు. ఏడు గుంటల భూమికి ఖరీదు చెల్లిస్తామని, మీరు ఒప్పుకుంటే తండాకు రోడ్డు సౌకర్యం లభిస్తుందని రైతుతో మాట్లాడారు. రైతు సానుకూలంగా స్పందించకపోవడంతో ఆయన జమ్ముల తండాలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. 20ఏళ్లుగా ఉమ్మడి సవాయిగూడెం, జమ్ముల తండాలను ఒకే నాయకుడు సర్పంచ్‌గా గెలుస్తు వస్తున్నాడని అప్పటి నుంచి ఇప్పటి దాకా కనీసం రోడ్డు మార్గం ప్రస్తావన తీసుకురాకపోవడం దారుణమని అన్నారు. గిరిజనులను నాయకులు చిన్నచూపు చూస్తున్నారని తెలిపారు. కలెక్టర్ స్పందించి వెంటనే తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, లేకుంటే గిరిజన నాయకులతో నిరసనతో ధర్నాలు ఉధృతం చేస్తామని అన్నారు. చంద్రశేఖర్, రాజ్ కుమార్, జాత్య నాయక్, నారాయణనాయక్, బాబు నాయక్, రాంబాబునాయక్, నరసింహనాయక్, రమేష్, బుచ్చన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి


పానుగల్ పీహెచ్‌సీ తనిఖీ చేస్తున్న డాక్టర్ మొగన్

వనపర్తి రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : అసంక్రమిక వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్ చెన్నై డాక్టర్ మొగన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అన్నారం సబ్ సెంటర్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించి అన్ని రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఆరోగ్య పరీక్షలు చేస్తూ ఎప్పటికప్పుడు రికార్డులో నమోదు చేయాలని అన్నారు. జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి రామచంద్రారావు, స్టేట్ ఎన్‌సీడీ కోఆర్డినేటర్ తోట శ్రీధర్, సూపర్‌వైజర్ రమేష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రామయ్య, మైత్రీ ఉన్నారు.

కమిటీ ఎన్నిక

పెబ్బేరు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీకాంత్ నాయబ్దార్, వైస్ ప్రెసిడెంట్‌గా రాఘవేందర్ రావు ఎంపిక కావడంతో తహసీల్దార్ లక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం పెబ్బేర్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మదన్, సురేష్, శ్రీనివాసులు, పరమేష్, రమేష్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు వైద్య పరీక్షలు

వీపనగండ్ల, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ చిన్నారులకు డాక్టర్ రాజశేఖర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబు, జ్వరం ఉన్న వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు ఉన్నారు.

కార్మికుల ధర్నా

చిన్నంబావి: మండల కేంద్రంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలని బుధవారం చౌరస్తాలో దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో గోపాల్, సాయిలు, మద్దిలేటి పాల్గొన్నారు

గెలుపే లక్ష్యంగా పని చేయాలి


మాట్లాడుతున్న బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి

ఆత్మకూరు, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి తెలిపారు. తిప్పడంపల్లిలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈనెల 19వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో మండల అధ్యక్షుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి, భగవాన్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, ఎల్లన్న, రాజు, అశోక్ భూపాల్, అంజి, నరేందర్‌గౌడ్, మాసన్న పాల్గొన్నారు.

కమ్యూనిటీ కాంప్లెక్స్ పరిశీలన

చిన్నంబావి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దమారూర్‌లో బుధవారం ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన కమ్యూనిటీ కాంప్లెక్స్ మార్కెట్‌ను డీఆర్‌డీవో నాగేంద్రం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో రామస్వామి, కార్యదర్శులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌ను పరిశీలించిన అధికారులు


ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్
కమ్యూనిటీహాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

శ్రీరంగాపురం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ఏడాది క్రితం నిర్మాణం జరిగిన నేటికి వినియోగంలోకి రాకపోవడంతో మంగళవారం ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'నిరుపయోగంగా కమ్యూనిటీ హాల్' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో డివిజన్ పంచాయతీ రఘునాథంరెడ్డి కమ్యూనిటీ హాల్ వద్దకు వచ్చి బుధవారం పరిశీలించారు. హాలుకు నీటి వసతి పరిశీలించారు. మరికొన్ని పనులు పూర్తి చేసి త్వరలోనే వినియోగం తేవాలని స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో రాజు, కార్యదర్శి నందకిశోర్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి


రిలే దీక్షలో మాట్లాడుతున్న జబ్బార్

వీపనగండ్ల, డిసెంబరు 18, (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు జబ్బార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గోవర్ధనగిరిలో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్ష బుధవారం మూడో రోజుకు చేరింది. ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు, రేషన్ కార్డులు, పింఛన్లు, సమస్యలను పరిష్కరించాలన్నారు. ఆర్ఐ కురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ దీక్ష శిబిరాన్ని సందర్శించి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, పెద్ద ఖాజా, కాంతమ్మ, రవి ప్రసాద్, వెంకటస్వామి, రేవతమ్మ, కృష్ణయ్య, సరోజ, బిచ్చన్న, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించాలంటూ కార్మికుల నిరసన


మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

పెద్దమందడి, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): తమ వెంటనే చెల్లించాలంటూ పంచాయతీ కార్మికులు మండల కేంద్రంలో బుధవారం నిరసన చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్ఐ గణేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు గట్టమ్మ, మజీద్ మాటాడుతూ ఐదు నెలల జీతాలు పంచాయతీ నుంచి చెల్లించలేదని తెలిపారు. మూడు నెలల నుంచి డబ్బులు, నూ నెలు పంచాయతీ కార్మికులకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలు వెంటనే చెల్లించాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లతో నిరసన వ్యక్తం చేశారు.

కాలువ లీకేజీ పరిశీలించిన అధికారులు

ఖిల్లాఘణపురం, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమలొద్దిన్‌పూర్ గ్రామ నాగ సముద్రం చెరువు ద్వారా సుమారు 200 ఎకరాల పంట పొలాలకు వెళ్లే సాగునీరు సైఫాన్ కాలువ లీకేజీ కావడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. లీకేజీ అవుతున్న కాలు వను బుధవారం ఇరిగేషన్ ఏఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. 30 సంవత్సరాల క్రితం పైపులతో సాగునీరు అందించడానికి ప్రత్యేకంగా నిర్మించిన సైఫాన్ నుంచి సైడ్ వాల్స్‌లు శిథిలావస్థకు చేరడంతో సాగునీరు వృథాగా వాగులోకి వెళ్లిపోతుందని తెలిపారు. సాగునీటి సరఫరాలో ఇబ్బంది కలుగుతుందని గుర్తించినట్లు తెలిపారు. ప్రతిపాదనను సిద్ధం చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

నల్ల చెరువును అభివృద్ధి చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి


నల్ల చెరువు కట్టను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్‌సంచిత్ గంగ్వార్, మునిసిపల్ చైర్మన్ మహేష్

వనపర్తి అర్బన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని నల్ల చెరువును పట్టణ ప్రజలకు నడక, వ్యాయామం చేసుకునేందుకు వీలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, మునిసిపల్ చైర్మన్ మహేష్, మునిసిపల్ అధికారు లతో కలిసి నల్ల చెరువును సందర్శించారు. బ్రిడ్జిపై నుంచి భారీ వాహనాలు నడవకుండా గేట్ పెట్టాలని సూచించారు. ప్రజలు నడకతో పాటు వ్యాయామం చేసుకునే విధంగా ఆట వస్తువులు, రెండు దిక్కుల అందమైన మొక్కలు అభివృద్ధి చేయాలని సూచించారు. మునిసిపల్ కమిషనర్ పూర్ణచందర్, వైస్ చైర్మన్ కృష్ణ, డీఈ యూనస్ తదితరులు ఉన్నారు.

ధాన్యాన్ని సక్సెస్‌ఫుల్ బిడ్డర్‌కు అప్పగించాలి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా: 2022-23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు వెంటనే సక్సెస్ ఫుల్ బిడ్డర్‌కు అప్పగించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సహకరించిన మిల్లర్లకే రాబోయే రోజుల్లో ధాన్యం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు.

పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి రూరల్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి) : పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిట్యాల చేయూత చిల్డ్రన్ హోమ్‌ను సందర్శించారు. వసతి పొందుతున్న విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, విద్య, మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న వంట గదిని, మరుగుదొడ్లను, పిల్లలు నివాసం ఉంటున్న గదిని , బెడ్ షీట్ లను పరిశీలించారు. పిల్లల విశ్రాంతి గదిలో దోమలు రాకుండా చూసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజలు


అమరచింతలో అన్నదానం నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

ఖిల్లాఘణపురం, డిసెంబరు18 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో కమ్మరి గేరి శివాలయం ఆవరణంలో బుధవారం అయ్యప్ప మాలధారులకు గురు స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. భక్తులు భజన కీర్తనలు, అయ్యప్ప స్వాముల పూజలు భక్తి తన్మయత్వంతో చేసి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. అయ్యప్ప మాల దరించి దీక్ష పూర్తయ్యి ఇరుముడి కట్టుకున్న భక్తులు శబరిమల యాత్రకు వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.

అమరచింత: హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం అయ్యప్ప భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నర్సింహులుగౌడ్, కమలాకర్‌గౌడ్, క్యామ భాస్కర్, రమేష్, శివన్న, వెంకటేశ్వర్ రెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అండగా ఉంటా

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి


ఆటో కార్మికులతో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి అర్బన్, డిసెంబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా, అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీఆర్ఎస్‌కేవీ ఆటో యూనియన్ కార్మికులు తమ డిమాండ్లను పరిష్కరించాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు నిరంజన్‌రెడ్డితో సమస్యలపై చర్చించారు. ఏడాదికి రూ.12 వేలు ఇస్తానని హామీ ఇచ్చారని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రేమ్‌నాథ్‌రెడ్డి, నాగన్న యాదవ్, కంచరవి, గిరి, రాము, తదితరులు పాల్గొన్నారు.